## చలివేంద్రం ప్రారంభించిన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్

గజ్వేల్:04 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం ఏఎన్ఆర్ గ్రూప్స్ మరియు, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ( కూల్ వాటర్) చలివేంద్రం




ప్రారంభించిన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తాపానికి ప్రజలకు అండగా నెలకొల్పిన చలివేంద్రం ప్రజలు వినియోగించుకోవాలని చలివేంద్రం ఏర్పాటు చేసిన లయన్ నాగేందర్ వారి మిత్ర బృందం ఏఎన్ఆర్ గ్రూప్,మరియు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు అలాగే ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ నాగేందర్, ఏఎన్ఆర్ గ్రూప్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

గజ్వేల్ నియోజకవర్గం:04 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం జప్తినాచారం గ్రామంలో వడ్లకొనుగోలు కేంద్రాని సీసీ కవిత ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ గ్రామ రైతులు అందరు వడ్లను అరపెట్టి, వడ్లను జల్లి పట్టి ప్రభుత్వం రైతులకు అందించే మద్దతు ధరకు ఐకేపీ సెంటర్ లో అమ్ముకోవాలని అన్నారు, అలాగే రైతులు ఎవరు కూడా ప్రైవేట్ దళారులకు వడ్లను మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దు అన్ని అన్నారు, రైతులు వడ్లను ఐకేపీ సెంటర్ కి వచ్చిన వెంటనే రైతులు వాళ్ళ పేర్లు నమోదు చేసుకొని టోకెన్ తీసుకోవాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, విఓఏ భవిత, గ్రామ మహిళా అధ్యక్షురాలు వజ్రవ్వ, ఐ ఎన్ టీ యూ సీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, హమాలీ సంఘము అధ్యక్షులు యమ లవణ్, ఏం.యాదగిరి, గ్రామ రైతులు గిరి నారాయణ రెడ్డి, చింతల ఆంజనేయులు గౌడ్, సిహెచ్.మల్లేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముస్త్యాల నర్సిములు, హమాలి కార్మికులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## బెజ్జోరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





భీంగల్:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 04

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పరిధిలో బెజ్జోర గ్రామంలో గురువారం రోజున కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది సొసైటీ అధికారి రవి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. విలేజ్ వీడీసీ కమిటీ మరియు కాంగ్రెస్ నాయకులు మరియు ఎంపీటీసీ ఆధ్వర్యంలో సొసైటీ రాజు చైర్మన్ యాసంగి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సరం యాసంగి వరి పంట కొనుగోలు ధర ఏ గ్రేట్ 2203,, కాగా సాధారణ రకం 2183,, రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దీనిని రైతులు దళారులకు అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిపి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు వీటీసీ పెద్దమనుషులు మరియు తదితరులు పాల్గొన్నారు.


## గురుకుల పాఠశాలకు కులర్ వితరణ

మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 04

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది కావున మన మోర్తాడ్ మండలంలోని మహాత్మా జ్యోతరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నైట్ టైం లో విపరీతమైన వేడి అవుతుంది అని తెలుసుకొని వారికి కులర్ డొనేట్ చెయ్యడం జరిగింది. ఒక కూలర్ డొనేట్ చేద్దాం అని చెప్పగానే మోర్తాడ్ "ఓరగంటి ఫ్యామిలీ" సభ్యులు ముందుకు వచ్చినరు మరియు లింబద్రి గారికి అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు సత్పుతె మనోజ్ తెలిపారు.



## గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై పిర్యాదు చేసిన బిజెపి నాయకులు





గజ్వేల్:04 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )

మాజీ మంత్రి కేటీఆర్ పై గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ నాయకులు పిర్యాదు చేశారు. కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో రెండో తారీకు రోజున మాట్లాడుతూ జై శ్రీరామ్ అనొద్దని, జై శ్రీరామ్ అంటే ఉ ద్యోగాలు రావని, హిందూ దేవుళ్ళ పైన నమ్మకాలు పోయే విధంగా మాట్లాడిన మాటలు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయి అన్నారు. రాజకీయాల కోసం ఇతర మతస్తుల సంకలు నాకుతూ వాళ్ళ దగ్గర మెప్పు పొందడం కోసం హిందూ మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతు న్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల వల్ల రాష్ట్రంలో ఉన్న హిందువులకు రక్షణ లేదన్నారు ప్రశాంతంగా హిందువులు పండుగలు కూడా నిర్వహించుకునే పరిస్థితి లేదన్నారు.

కేటీఆర్ ఏ రకంగా అయితే హిందువులను హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా కేటీఆర్ జై శ్రీరామ్ అనే అనొద్దని అన్నారు. అదేవిధంగా కేటీఆర్ నిజమైన హిందువే అయితే హిందువులకే పుట్టి ఉంటే ముస్లింలను క్రైస్తవులను అలాగే అనే దమ్ముందా అని పెద్దగా చేశారు. కేటీఆర్ మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకొని తెలంగాణలో ఉన్న హిందూ సమాజానికి కూడా క్షమాపణలు కోరానాలని చెప్పారు. మరొకసారి హిందువుల గురించి కానీ ఇందు మనోభావాలు దెబ్బ తీసే విధంగా కానీ మాట్లాడితే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగనియ్యబోమని ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే నాలుక చీరేస్తామని హెచ్చరించారు హిందువులను కించపరిచేలా మాట్లాడిన హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడిన మాటలు యావత్తు హిందువుల మనోభావాలు దెబ్బతినెల ఉన్నాయి కాబట్టి తనకి గజ్జల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చి కచ్చితంగా అతని పైన కేసు నమోదు చేసి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్, లింగం, సంతోష్, అరవిందు, జూపల్లి సాయికిరణ్, రెక్కీ గౌడ్, నరేష్, గుంటుకు రామస్వామి, టి.లక్ష్మారెడ్డి, చిక్కుడు రాజు, చిక్కుడు ప్రసాద్, స్వామి, కొండ రవి, సంతోష్, మరికంటి కృష్ణ బాబు, తదితరుల పాల్గోన్నారు..

## మల్కాజిగిరి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్

మల్కాజిగిరి,ఏప్రిల్04,(ప్రజా కలం ప్రతినిధి)



మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ పార్టీలో స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తో పాటు స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సయ్యద్ మబ్బు, ఫారుక్,ఫరీద్,మేమిన్ బాష,గౌస్ బాయ్, ఆరిఫ్,ఫైజల్, షకీల్,మజీద్,వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, ఉ మేష్ సింగ్,సత్యమూర్తి,వినోద్ యాదవ్, సత్యనారాయణ,బాబు,వెంకు,సంతోష్ రాందాస్, సంపత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరు అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ స్థల పరిశీలన చేసిన రెవిన్యూ అడిషనల్ కలెక్టర్




వాజేడు, ఏప్రిల్ 4:(ప్రజాకలం ): ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు సమీపంలోని, అంతర్రాష్ట్ర రవాణా చెక్ పోస్టును ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. మహేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అనేక అంశాలపై వాజేడు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ కలెక్టర్ జి. మహేందర్ స్థల పరిశీలన చేశారు. అనంతరం నాడు నేడు తెలుగు దినపత్రిక సంపాదకులు వాజేడు వాస్తవ్యులు గౌరవనీయులు రాజు ,జిల్లా అడిషనల్ కలెక్టర్ తో మూగజీవాల వేసవి దాహం పై అదనపు కలెక్టర్ కు సమస్యను విన్నవించారు. వాజేడు, నుండి పేరూరు వరకు వేసవికాలం లో మూగజీవాలు దాహార్తి కొరకు అల్లాడుతున్నాయని,మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి, గేటు వాల్ తెరిచి,మూగజీవాలకు ,పశువుల కు వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు మూగజీవాలకు మంచి నీటి వసతి కల్పించాలని అడిషనల్ కలెక్టర్ కు నోరు లేని మూగజీవాలు వేసవిలో పడే నీటి సమస్యపై వివరించారు. దీనిపైన స్పందించిన అదనపు కలెక్టర్ మహేందర్ మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి, మూగజీవాల దాహార్తి కొరకు వెంటనే''నీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. మూగజీవాల వేసవి దాహార్తిపై అదనపు కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్లి మూగజీవాలకు మంచినీటి సదుపాయం కల్పించినందుకు, పలువురు రైతులు, పశువుల యజమానులు, జంతు ప్రేమికులు, జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు నాడు నేడు సంపాదకులు యువకులు, విద్యావంతులు రాజు ను చరవాణిల ద్వారా అభినందనల వర్షం కురిపించారు.





## లక్ష్మీ కెనాల్ ఆయకట్టు కింది పంటలకు నీరు విడుదల చెయ్యాలి

### -చివరి తడిగా 10రోజులకు 0.3TMC నిరందించాలి

### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి డిమాండ్

బాల్కొండ :(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 04

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని లక్ష్మీ కెనాల్ ఆయకట్టు కింద ఉన్న పంటలను బ్రతికించుకోవడానికి లక్ష్మీ కెనాల్ నీటి విడుదలను కొనసాగించాలని (ఎస్ ఆర్ ఎస్ పి) ఎస్.ఈ, సీఈ గార్లను కోరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ఈ సందర్భంగా రైతుల కోరిక మేరకు రోజుకు 400 క్యూసెక్కుల చోప్పన చివరి తడిగా 10 రోజుల పాటు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి. రైతులు మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి గారు ఎన్నిసార్లు మొత్తుకున్నా వినకుండా ఈ ప్రభుత్వం నీటి అలకేషన్ లేని ప్రాంతాలకు వరదకలువ ద్వారా 4 టిఎంసిలు క్రిందికి విడిచి అలకేషన్ ఉన్నటు వంటి లక్ష్మీ కెనాల్ ,చౌట్పల్లి హనంత్ రెడ్డి లిఫ్ట్, నవాబ్ లిఫ్ట్ ల ఆయకట్టు లోని రైతన్నలకు సాగు నీరు ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తుంది. ఏది ఏమైనా లక్ష్మీ కెనాల్ ద్వారా ఆఖరి తడి కొరకు నీటి విడుదల కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి.

## గజ్వేల్ లో కొనసాగుతున్న క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నీ

గజ్వేల్:04 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో ఐ ఓ సీ భవనం పక్కన ఖాళీ ప్రదేశంలో కీర్తి శేషులు కొత్త బాబురావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ పోటీల్లో గురువారం పాల్గొన్న కౌన్సిలర్ శీర్ల శ్యామల మల్లేష్ మాట్లాడుతూ



విద్యతో తో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని యువతకు విద్యార్థులకు సూచించారు యువత చెడు అలవాట్ల వైపు మల్లకుండ యువతని క్రీడల వైపు మల్లె విధంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్, మరియు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేబర్థి మాజీ సర్పంచ్ అశోక్,క్రికెట్ క్రీడాకారులు కొల్ల శ్రీనివాస్, ఖాజా పాషా, భాస్కర్, వెంకటేష్, గౌస్, స్వామి, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ ఉత్సాహాలు

దుబ్బాక / రాయపోల్ ఏప్రిల్ 05 ( ప్రజా కలం ప్రతినిధి )

రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి ఎస్సీ కాలనీలో గ్రామ దేవతలైన పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



రెండు రోజులు జరగనున్నాయి. ముఖ్య అతిథిగా భార్గవ శర్మ యంత్ర ప్రతిష్ఠోత్సవంలో పాల్గొంటారు. శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యవచనం, అఖండ దీపారాధన, వాస్తు, నవగ్రహ, సర్వతోభద్ర, యోగిని, మాతృక మంటప పూజ, నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ జలాధివాసము, మంగళహారతి, మంత్రపుష్పము జరగనున్నాయి. సాయంత్రం 5 గంటలకు దాన్యాదివాసం, పుష్ప దివాసం, ఫలాదివాసం, మంగళహారతి, తీర్థప్రసాదాలు వితరణ ఉ న్నాయి.

శనివారం రోజున స్థాపిత దేవతా హెూమం, గర్త సంకారం, విగ్రహ యంత్ర ప్రతిష్ట, కాలన్యాసం, బలి ప్రధానం, పూర్ణహుతి ఉ ంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ బోనాలు తీయబడును. అమ్మవారి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.